

# తెలుగు వారి
# పెళ్లి కథ...





దేశంలో ఎన్నిరకాల వివాహ సంప్రదాయాలు ఉన్నా తెలుగు వారి సంప్రదాయానికి విశిష్ట స్థానం ఉంది. నిజంగా తెలుగు కల్యాణం, కమనీయం. మంగళవాద్యాల నడుమ జరిగే తెలుగు పెళ్లిళ్ళు ఆది నుంచి ఆసక్తికరంగా సాగి చివరకు వరుని అలకపాన్పు వేడుకలతో ముగుస్తుంది. గతంలో పెళ్లిళ్ళు 16రోజులపాటు ఓ పండుగలా జరిగేవి. రానురాను ఆ పెళ్లిరోజులు తగ్గుతూ చివరకు ఒక్కరోజే జరిగే పరిస్థితులు నేడు ఏర్పడింది. నాడు వధూవరులను బ్యాండు మేళాలతో టాపులేని కారులో పురవీధులలో ఊరేగించేవారు. ఇప్పుడు ఈ వేడుకను జరపడమే కరువైంది.







